## అనుమతుల్లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి:

## ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్



కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి)బీజిల్లా కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తు నిరుద్యోగులతో కోచింగ్ సెంటర్ నిర్వహకులు చేలగాటం ఆడుతున్నారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు నగరంలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లు ఎటువంటి అనుమతులేకున్న నేలకొల్పి సరైన సౌకర్యాలు కల్పించకుండ అంబేద్కర్ స్టేడియాన్ని అడ్డగా చేసుకోని నిరుద్యోగుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు సరైన ఫ్యాకల్టి ఆకమ్మడేషన్ లేకుండ ఇరుకిరుకు గదుల్లో బోధించుతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అదేవిధంగా కోచింగ్ సెంటర్ల కనుగుణంగా హాస్టల్ ఏర్పాటు చేసి డబ్బులే కాకుండా విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను కూడా లాక్కొని పెట్టుకుంటున్నారని ఉద్యోగం వస్తే ఒక రేటు రాకపోతే ఒక రేటు అంటూ నిరుద్యోగ తీవ్రతను ఆసరా చేసుకుని నగరంలోని ఇనిస్ట్యూట్ సెంటర్లు నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారన్నారు తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ప్రైవేటు కోచింగ్ ఇన్స్టిట్యూట్లో దగ్గర డబ్బులు దండుకొని గాలికి బెదిరిస్తున్నారు ఇకనైనా కోచింగ్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించిన బాధ్యతగా వివరించాలన్నారు అదేవిధంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై ఐటి దాడులు చేయాలని డిమాండ్ చేశారు

## బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతు ప్రకటించిన కరీంనగర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం .

కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి)బీజరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం నేతలు విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, విశ్వబ్రాహ్మణుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి,విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ రాజ బ్రహ్మచారి , ఇతర నేతలు కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా విశ్వకర్మ లను అనేక రాజకీయ పార్టీలు వారి స్వార్థంకోసమేవినియోగించుకున్నారని , ఆర్థికంగా రాజకీయంగా విశ్వకర్మల అభివృద్ధికి ఏ రాజకీయ పార్టీ కృషి చేయలేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బృహత్ ప్రణాళికతో నిరుపేద విశ్వ కర్మ ల కోసం మోదీ ప్రభుత్వం విశ్వకర్మ యోజనపథకాన్ని తీసుకొచ్చిందన్నారు.విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపిక కాబడిన వారికి ట్రైనింగ్ తో పాటు ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వంఅందించిచేయూతనిస్తుందన్నారు విశ్వకర్మలకు లేబర్ కార్డుతో పాటు అంత్యోదయ కార్డు కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణ గుర్తించిన దాఖలాలు లేవనీ, విశ్వబ్రాహ్మణుల గురించి ఆలోచించేది బిజెపి పార్టీ మాత్రమేన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విశ్వకర్మలకు పెద్దపీట వేసి విశ్వకర్మ సమ్మాన్ నిధి కింద 13 వేల కోట్ల రూపాయలను కేటాయించడం గొప్ప విషయమన్నారు. విశ్వబ్రాహ్మణుడైన శ్రీకాంత్ చారి తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారనీ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విశ్వబ్రాహ్మణులకు కనీస గుర్తింపు లేదన్నారు. లోగడ జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మాత్రమే విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిందనీ, విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ప్రోత్సహించేది బిజెపి పార్టీ మాత్రమేన్నారు.. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం ప్రధాని మోదీ విశ్వకర్మ ను గుర్తించి 18 రకాల చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రకటించిందన్నారు. మోదీ ప్రభుత్వం విశ్వకర్మ కౌశల్ యోజన పథకంతో అర్హులను గుర్తించి లబ్ధి పొందేలా కృషి




చేస్తోందన్నారు. విశ్వకర్మలకు పూర్తి న్యాయం జరగాలంటే కరీంనగర్లో బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాముల పర్తి పర్తి వేణుగోపాల చారి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, బీజేపీ ఓబీసి వైస్ ప్రెసిడెంట్ ,మియాపురం లక్ష్మణ చారి, విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ మంచిర్యాల రాజ బ్రహ్మచారి ,జిల్లా ఉపాధ్యక్షుడు శానా గుండా నరేష్, శ్రీరామోజు రామూర్తి ,రుద్రో జు లక్ష్మణాచారి గారు, గర్రెపల్లి శ్రీనివాస్ ,గొల్లపల్లి సదాచారి నందగిరి బలరాం ఉ దార%శీ% కనక చారి, అన్నాజి సదానందం, శ్రీమంతుల శ్రీనివాస్ ,పాముల పార్థి దయ సాగర్ ,గుగ్గిళ్ల చంద్రమోలీ ,శానా కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.

### బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి..

పరకాల మే 4 (వుదయం ప్రతినిధి): పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి గారి ఆదేశానుసారం పరకాల పట్టణ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాలలో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాములో తెలంగాణలో కరువు అనే మాటే లేకుండా రాష్ట్ర ప్రజలందరు ఆనందోత్రాలతో జీవితం సాగించారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు తెచ్చిపెట్టిందని పంట పొలాలకు నీళ్ల లేక తెలంగాణలో కొన్ని ఏరియాలలో తాగడానికి నీళ్లు దొరకక ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారని మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే మన బతుకులు బాగుపడతాయని తెలంగాణలో

రైతు రుణమాఫీ కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పరకాల పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు రైతు బీమా, మహిళల కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో నే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో అమలుపరిచి ప్రజల సంక్షేమం కోసం మహిళా అభ్యున్నతికి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళా సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఈ సంక్షేమ పథకాలన్నీ బూజు పట్టాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర తో తెలంగాణ ప్రజలు మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ మీద చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి తట్టుకోలేక బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుట్రపన్ని ఓటమి భయముతో ఎన్నికల కమిషన్ కి



ఫిర్యాదు చేసి కెసిఆర్ బస్సు యాత్రని నిషేదింప చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకి ఒరిగింది ఏమీ లేదని తెలంగాణ వాదులు విద్యావంతులు మేధావులు కార్మికులు కర్షకులు రైతన్నలు అందరు ఒక్కసారి ఆలోచించి రైతు పక్షపాతి కెసిఆర్ బలపరిచిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సిరిసిల్ల నేతన్నల గోసలు ముఖ్యమంత్రి కి కనబడడం లేదా.

## మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు వాసాల రమేష్.



కరీంనగర్, మే 04 (వుదయం ప్రతినిధి)బీసిరిసిల్లకు వచ్చిన ముఖ్యమంత్రి కి నేతన్నల గోసలు కనిపించలేదా.. కనీసం ఆత్మహత్య నేతన్న కుటుంబాన్ని పరామర్శించలేని పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయనకు రాజకీయాల మీద ఓట్ల మీద ఉన్న శ్రద్ధ , సమస్యల పరిష్కారం పై లేదని, 6 గ్యారంటీల అమలుపై లేదని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ విమర్శించారు. కరీంనగర్ లోని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరు సిరిసిల్ల అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా సిరిసిల్ల పట్టణానికి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికుల కష్టాలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం విచారకరమన్నారు.సిరిసిల్లలో దాదాపు 30 వేల పైగా కార్మికులు ఉన్నారనీ, పాత బకాయిలు చెల్లించకపోవడం తో నేత కార్మికుల పరిస్థితి గోరంగా మారిందన్నారు. వస్త్ర పరిశ్రమ మూతపడటంతో చేనేత కార్మికులు దినదిన గండంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం చేనేత పరిశ్రమకు దాదాపు 300 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలనీ, చేనేత బకాయిల చెల్లింపు పై ఎంపి బండి సంజయ్ దీక్ష చేపడతారని తెలిసి హడావిడిగా 50 కోట్ల రూపాయలు విడుదల చేశారనీ, ప్రభుత్వం విడుదల చేసిన 50 కోట్ల రూపాయలు, బతుకమ్మ చీరల వ్యాపారులకు 25 కోట్ల..మిగతా 25 కోట్లు అనుబంధ ప్రాసేసింగ్ వారికి చెల్లించారన్నారు. మిగిలిన బకాయిలను ఎన్నికల కోడ్ సాకుగా చూపకుండా ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ముఖ్యంగా 20 వేల మంది

చేనేత పరిశ్రమపై ఉపాధి పొందుతున్నారనీ,ఆచరణలో లేని వాగ్దానాలు చేసి నిలుపుకోకుండ కాంగ్రెస్ ప్రభుత్వంవ్యవహరిస్తోందన్నారు. చేనేత కార్మికులకు ఎలాంటి భరోసా కల్పించకుండా సీఎం రేవంత్ పర్యటన ముగించారని, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితుల్లో లేదన్నారు. చేనేత సమస్యలపై డిసెంబర్ 18 వ తేదీన జేఏసి తరపున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీ వినతి పత్రం అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.మార్కెటింగ్ రంగంలో పోటీ తత్వం పెరిగిపోయిందన్నారు.ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.సర్వేలు అన్ని బీజేపీ కి అనుకూలంగా ఉన్నాయని తెలిసి, కారు ఢిల్లీకి పోయి పువ్వు అవుతుందని కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా వ్యాఖ్యలు చేశారనీ, ఒకవైపు బిఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ లోకి చేర్చుకొని, మరోవైపు కారు కమలంగా మారుతుందని అనడం హాస్యాస్పదమన్నారు. జూన్ 4 వ తేది నాటి ఫలితాలతో కాంగ్రెస్ కి దిమ్మ తిరిగిపోవడం ఖాయమన్నారు. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహారాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసినట్లు కనబడుతుందని, కాంగ్రెస్ బీఆర్ఎస్ కు ఉన్న బంధాలతోనే సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి భయంతో ఫేక్ వీడియోలు క్రియేట్ చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే కేసు నమోదు అయ్యిందనీ తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధి, సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిన బిజెపి నాయకులు



అలంపూర్ మే 4 (వుదయం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ, అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే.అరుణమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని, వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అయిజ పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి, బ్రహ్మ రెడ్డి హాస్పిటల్, స్రవంతి హాస్పిటల్ రాయచూర్ రోడ్డులో గల ఎస్ఎల్ఎన్ హాస్పిటల్ లలో పండ్లు, బ్రెడ్లను జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ స్వామి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ చిన్నికృష్ణ, భూత అధ్యక్షులు కే రాజశేఖర్, టి.నర్సింహులు, యుగంధర్ రెడ్డి, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటి మాత్రమే అమలు ఎంపీపీ రాజారెడ్డి

గద్వాల మే 4 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటే అమలు చేసిందని మల్దకల్ మండలం ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం రోజు మల్దకల్ మండలం లోని టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి బీఆరెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ అర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఎంపీపీ రాజారెడ్డి మాట్లాడుతూ అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్టు ప్రజల పరిస్థితి అయ్యిందన్నారు. చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుంది కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. కాబట్టి కాంగ్రెస్ కు శిక్ష పడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయని, మంచినీళ్లు వస్తలేవని, పింఛన్లు అందుత లేవన్నారు. కేసీఆర్ తెచ్చిన పథకాలన్నీ తీసేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయన్నారు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, పింఛను అన్నీ గోవిందా అయ్యాయన్నారు. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసమన్నారు మీరు ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తామన్నారు. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష అని సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ హయాంలో అమలయ్యాయన్నారు. కాంగ్రెస్ వచ్చాక అంతా రివర్స్ అయ్యిందన్నారు. కరెంటు మీటర్లు కాలిపోతున్నాయని రిపేరుకు పదివేలు ఖర్చవుతోందన్నారు. 2 లక్షల రుణమాఫీ చెయ్యలేదని, రైతు బంధు 10 వేలు చెయ్యలేదన్నారు. కల్యాణ లక్ష్మి లేదు తులం బంగారం లేదన్నారు. 4000 పింఛన్లు ఎవరికీ ఇవ్వలేదని పంటకు 500 రూపాయల బోనస్ అసలేలేదన్నారు. పంట కొనుగోలు ఎందుకు చెయ్యడం లేదన్నారు. రైతుల జీవితాలతో ప్రభుత్వం ఎందుకు ఆడుకుంటున్నదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారును గెలిపించాలని కోరారు. గుంపు మేస్త్రీకి మాట లెక్కువ చేతలు తక్కువన్నారు. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు మీ ఓటు నొక్కాలన్నారు. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన



బాధ్యత మనపై ఉందన్నారు. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటి వెలుగు కళ్లద్దాలు పెట్టుకుని ఒకటో నంబరు బటన్ పై నొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

అలంపూర్ మే 3 (వుదయం ప్రతినిధి)గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజాభిష్టానం మేరకు జోగులాంబ గద్వాల జిల్లాను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు గద్వాల నియోజక వర్గంలో సబ్బండ వర్గాల ప్రజల పోరాటం ఫలితంగా 2016 అక్టోబర్ 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాను సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలకు పరిపాలన సులభంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33 జిల్లాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సులభంగా జరిగే విధంగా ప్రతి జిల్లాకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ



కేటాయించడం జరిగింది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 140 రోజులకే పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల 6 గ్యారంటీలకు అమలు పై, అభివృద్ధి పై దృష్టి పెట్టలేదు. ప్రజల సమస్యపై ఏనాడు కూడా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించలేదు. కానీ జిల్లాలను రద్దు చేయాలని కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు సులభంగా జరుగుతున్న పరిపాలనను మళ్లీ ఒకసారి పూర్వం ఏ విధంగా ఉండేదో అదే విధంగా వచ్చే విధంగా సీఎం కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలను రద్దు చేస్తానన్న ఆలోచనను వెనక్కు తీసుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మానుకోవాలి. ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ ల పైన దృష్టి పెట్టి ప్రజలను అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లాను రద్దు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అన్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహనే ఫ్లాగ్ మార్చ్ : ఎస్పై చంద్రకాంత్



అలంపూర్ మే 3 (వుదయం ప్రతినిధి) శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా ఎస్పీ రితురాజ్ ఆదేశాల మేరకు మానవపాడు మండలంలోని కొర్విపాడు గ్రామంలో ఐటిబిపి బలగాలు, మండల ఎస్పై ఆధ్వర్యంలో

శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై చంద్రకాంత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కూడిన ఐటిబిపి సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఐటిబిపి ఇన్స్పెక్టర్ కైలాస్ రామ్, మండల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ...

### మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి





కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ కార్మికులకు వాటర్ సప్లై కార్మికులకు ఎలక్ట్రికల్ వర్కర్స్ కు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది ఇంజనీరింగ్ సెక్షన్ లో పని చేస్తే వాటర్ సప్లై సిబ్బందికి చల్లని నీటి కాళ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ నిండా తీవ్రత ఎక్కువగా

ఉన్నందున పారిశుద్ధ కార్మికులు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులు నిర్వహించాలని తెలియజేశారు వారికి ఓఆర్ఎస్ పార్టీలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బొట్టు తిరుపతి తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రవల్లి లో జరిగే బహిరంగ సభా స్థలాన్ని హెలిపాడ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన

### జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్. చౌహాన్ జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల మే 4 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాహూల్ గాంధీ పర్యటన సందర్భంగా ఆదివారం 5 వ తేదీ నాడు ఎర్రవల్లి లో జరిగే బహిరంగ సభ స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని జోగుళాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్. చౌహాన్,జిల్లా ఎస్పీ రితిరాజ్ పరిశీలించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాహూల్ గాంధీ

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బాగంగా రేపు 5వ తేదిన ఎర్రవల్లి చౌరస్తా లో జరుగు బహిరంగ సభకు రానున్న సందర్భంగా ఎర్రవల్లి లోనీ షేక్ పల్లి రోడ్డు లో నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని , వాహనాల పార్కింగ్ ప్రదేశాలను, 10వ బెటాలియన్ లోని హెలిపాడ్ ప్రదేశాలను జోగుళాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ రితిరాజ్ తో కలిపి పరిశీలించారు. ముఖ్య మంత్రి కాన్వాయ్ రూట్ మ్యాప్ ను, సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటుల ప్రదేశాలను పరిశీలించడమైనది. బందోబస్తుకు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ ముఖ్య మంత్రి పర్యటన

సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, జాతీయ రహదారి పై వెళ్లే వాహనాలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమనం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. డిఐజి వెంట ఎస్పీతో పాటు అదనపు గుణ శేఖర్, డి.ఎస్పి సత్యనారాయణ, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఆలంపూర్ సి. ఐ రవి బాబు, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ ఉన్నారు.

# గ్యారెంటీ లేని 6 గ్యారంటీలను నమ్మకండి...

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల కల్లెడ మూరపల్లి గ్రామాలలో స్థానిక గ్రామస్తులు మహిళలతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి సమావేశమయ్యారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది కానీ ప్రజల కష్టాలు మాత్రం త్వరగా లేదు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అనేక విధాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు అదే పంట కొనసాగిస్తుంది ఎన్నికలకు ముందు ఆరోగ్యాల పైన పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మీనమేషాలు లెక్కిస్తుంది కాంగ్రెస్ బిఆర్ఎస్ దందు తల్లి తెలంగాణను వంచించడంలో ఈ రెండు ఒకదానిని ఒకటి మించిన గాని ప్రజలు గ్రహించాలని మోసం చేస్తున్న పార్టీలను గెలవకుండా చూడాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నదని అన్ని రంగాల్లోనూ మహిళల సాధికారిక కోసం మహిళలు స్వయంగా నిలదొక్కుకోవడం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు మహిళా స్వయం సహకార వృద్ధాల సభ్యులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి చిత్తశుద్ధితో కష్టపడుతున్న కేంద్ర ప్రభుత్వం మన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం మహిళా సంఘాల ద్వారా మహిళలకు గత ఐదేళ్లలో 6382 కోట్ల రుణాలు పంపిణీ జరిగింది ప్రతి పేదింటి మహిళలకు సొంత ఇల్లు ఉండాలని బిజెపి ప్రభుత్వం లక్ష్యం ఆ లక్ష్యం కోసం ఇప్పటిదాకా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు నడవాల తిరుపతి జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగన్న జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు



ఇట్నేని రమేష్ కొక్కుల గణేష్ కర్నే నర్సింహారెడ్డి బొమ్మ కంటే గంగాధర్ గడ్డం రమేష్ తూకుంట్ల రాంరెడ్డి తాళ్ల శ్రీనివాస్ హరీష్ వంగ మధుకర్ శేఖర్ మహేందర్ సజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి...

### సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) ఇంటి నుంచి బయటకు రాలేని వృద్ధులు దివ్యంగుల కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినందున ఓటర్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి అశోక్ కుమార్ కోరారు శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆయన మాట్లాడారు తమ అసోసియేషన్ ప్రతినిధులం హెూమ్ ఓటింగ్ ఓటు హక్కు వినియోగం పై అవగాహన సమావేశాలు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్గించిన విషయం గుర్తు చేశారు జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు 40 శాతం పైబడిన అంగవైకల్యం గల వారు హెూమ్ ఓటింగ్ కోసం అర్హులైన 849 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు జిల్లాలో ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యం ఈ మే నెల 3 నుంచి ఎన్నికల అధికారులు ప్రారంభించగా 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు జిల్లా వ్యాప్తంగా హెూం ఓటింగ్ కోసం 36 బృందాలను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారని తొలి రోజు 320 మంది వినియోగించుకున్నారని చెప్పారు జగిత్యాల నియోజకవర్గంలో 374 మంది కొరుట్ల నియోజకవర్గంలో 216 మంది ధర్మపురి నియోజకవర్గంలో 259 మంది అర్హులుగా గుర్తించారని ఈ నెల 6 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది మొదటిసారి ఇళ్లకు వెళ్లినప్పుడు దరఖాస్తు చేసుకున్న వారు లేక పోతే ఈ నెల 8న మరో అవకాశం ఇస్తారని సద్వినియోగం చేసుకోవాలని హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి అశోక్ రావు సత్యనారాయణ కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు పట్టణ అధ్యక్షులు పి సతీశ్ రాజ్ ఉప్పుగళ్ల మురలీదర్ బొబ్బాటి కరుణ జిల్లా డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# సంవత్సరానికి ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ...




కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రాష్ట్ర ఇంచార్జ్ మహమ్మద్ ఫహద్ ప్రతి క్ సింగ్ ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నేషనల్ స్టూడెంట్ యూనియన్

ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కోరుట్ల పీవీ నర్సింహారావు వెటర్నరీ కళాశాల ఆవరణలో మహెబ్బత్ కి దుకన్ కార్యక్రమాన్ని ప్రారంభించే యువ న్యాయ్ పాత్రలని విద్యార్థులకు అందజేసి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ సంవత్సరానికి ఇస్తా అని చెప్పినా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి పది సంవత్సరాలు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా యువతరం మోసం చేస్తున్న తీరున వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువత కలిగే ప్రయోజనాలను వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏర్పడితే విద్యార్థిని విద్యార్థులకు దేశ ప్రజలకి ఏం చేస్తారు అనే అంశాలపై చర్చించడం జరిగింది. యువకులందరరూ కచ్చితంగా కాంగ్రెస్ ఎంపీలను గెలిపించుకోవాలని నిశ్చయంతో ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యనిర్వహ అధ్యక్షులు విజయ్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు శివ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు షేర్ బారత్ కోరుట్ల అసెంబ్లీ కార్యనిర్వహ అధ్యక్షులు గడ్డల భారత్ మల్లాపూర్ మండల అధ్యక్షులు నరేష్ అబ్దుల్ జాకీర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వినోద్ కుమార్



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన ఇట్టేడు గంగారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు తో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వినోద్ కుమార్ ఈ పరామర్శలో జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ గూడూరు ప్రవీణ్ మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తూల ఉమా మండల అధ్యక్షులు సత్తిరెడ్డి ఎంపిటిసి అజిత్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించిన చెదలు సత్యనారాయణ



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ప్రభుత్వ విములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి నేను చాలా రాజేందర్రావుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును

అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించిన చెదలు సత్యనారాయణ ఈ సందర్భంగా చదలు సత్యనారాయణ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సిలిండర్ గృహలక్ష్మి లాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్ రావు ని గెలిపిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడితే సమాన మినిమం కూలి వేతనం 400 రూపాయలు ఇస్తామని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొత్త శంకర్ 100 మహేష్ తోట నరేష్ తోట రమేష్ మేకల మల్లేశం కొప్పుల గంగాధర్ బోదాసు నర్సయ్య వేముల కృష్ణ బోధ సప్పి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన చెన్నమనేని శ్రీనివాస్ రావు



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయిన్పల్లి సత్యం రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గంగాధర్ అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు నేరుగా అకౌంట్ లో డబ్బులు వేసిన ఘనత మోడి దే...

### ఉపాధి హామీ కూలీని పెంచి వారి కష్టానికి తగ్గట్టు వేతనాలు ...

### భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు నేరుగా అకౌంట్ లోకి డబ్బులు వేసిన ఘనత నరేంద్ర మోడీ దేనని అదేవిధంగా ఉపాధి హామీ కూలీని కూడా పెంచి వారి కష్టానికి తగ్గట్టుగా వేతనాన్ని ఇస్తున్నారు ఇంకా చిన్న స్వర్ణఖరు రైతుల కొరకు కిసాన్ సన్మాన్ నిది తో చిన్న రైతులకు సంవత్సరానికి 6000 రూపాయలు పెట్టుబడి సహాయం కింద అందజేస్తున్నారన్నారు అలాగే కరీంనగర్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పొడుగు బలహీన వర్గాల అభ్యర్థి సబ్బంద వర్గాల కొరకు అనిత ఉద్యమాలు చేశారు ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు



అత్యధిక సంఖ్యలో పాల్గొనే కమలం వృత్తిపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆల్గోట్ ప్రమోద్ తేద్దు మహేష్ కోడిపల్లి అనిల్ రెడ్డి శనిగరపు చిన్న రాజం లింగేశ్వర సాయి తదితరులు పాల్గొన్నారు

# నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడాలి.!

### – వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ, మే 04(వుదయం ప్రతినిధి) : నేరానికి పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షపడే విధంగా పోలీస్ అధికారులు విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ నేరాల్లో నేరస్తులకు కోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష విధించడంలో విశేష కృషి చేసిన పబ్లిక్ ప్రాసీక్యూటర్లు, దర్యాప్తు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కోర్టు విధులు నిర్వహించే పోలీస్ అధికారులు కోర్టు, భాధితులు, పోలీసులు వారధిగా నిలుస్తూ శిక్షల శాతం ఘననీయంగా పెంచాల్సిన బాధ్యత పోలీస్ సిబ్బందిపై వుందని. నేరం చేస్తే తప్పక శిక్ష పడుతుందనే నమ్మకాన్ని నేరస్తులకు భయం కలిగించాలని,



ముఖ్యంగా నేరస్తులకు కోర్టులో శిక్షపడటం ద్వారా బాధితులకు కోద్ది వరకు స్వాంతన చేకూరడంతో పాటు పోలీసులపై నమ్మకం గౌరవం పెరుగుతుందని. అలాగే మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడిన నేరస్తులకు తప్పక శిక్షపడేందుకుగా కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు, దర్యాప్తు పోలీస్ అధికారులు తీవ్రంగా కృషి చేయాలని, గ్రేవ్ కేసుల్లో నేరస్తులకు వంద శాతం శిక్ష పడేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపోందించుకోవాలని, రానున్న రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి నేరస్తులకు శిక్షలు పడటంలో తెలంగాణలోనే వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రథమ స్థానం వుండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి, డిప్యూటి డైరక్టర్ ప్రాసిక్యూషన్ యం. సత్యనారయణ, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు, గణేష్, మామునూర్ ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్, ఇన్స్ స్పెక్టర్ అశోక్, అడిషినల్ పి.పి లు రంజిత్, రాజమల్లరెడ్డి, స్టివేన్ తో పాటు ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డులు, సిసిఆర్‌బి సిబ్బంది పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి మే 4( వుదయం ప్రతినిధి):వరంగల్ పార్లమెంట్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం తిర్మలయపల్లి, గన్నరం గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం లో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడవిపంది దాడిలో ఒకరి మృతి



లక్షెట్టిపేట మే 4: (వుదయం విలేఖరి ):మండలం లోని ఎల్లారం గ్రామానికి చెందిన గొర్ల బాలయ్య అనే 64సంవత్సరాల వృద్ధుడు అడవిపంది దాడి చేయగా తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు.

మృతుడు తనకు ఉన్న బర్లని మేపేందుకు రోజు మాదిరిగా గ్రామ శివారులో వాగుకు వెళ్లగా అక్కడ ఆడవిపంది దాడి చేయడంతో చనిపోయాడు. మృతుడి కొడుకు గొర్ల సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# ఉపాధి హామీ పథకం తెచ్చిందే కాంగ్రెక్



ెల్లంపల్లి, మే4 (వుదయం ప్రతినిధి) లోక్‌సభ ఎన్నికల ప్రచారం భాగంగా తాండూర్ మండలం లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వినోద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం అమల్లోకి తెచ్చింది సోనియాగాంధీయేనని, పేదల ఆకలి తీర్చేందుకు సోనియా ఈపథకాన్ని తెచ్చారని చెప్పారు. వంద రోజుల పనిని 42 రోజులకు తగ్గించారని, కూలీ కూడా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ఉపాధి కూలీలకు వందరోజుల పనితో పాటు 400 రూపాయలు గిట్టుబాటు అయ్యేలా చూస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్తించారు. అనంతరం ఐబీలో వ్యాపారులను ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి ఓటు హక్కు వినియోగం...

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) వయస్సు మళ్లీన పోలింగ్ కేంద్రాలకు రాని వృద్దులు అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమీషన్ అనుమతి మేరకు జిల్లాలో హెూమ్ ఓటింగ్ జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా తెలిపారు లోకసభ ఎన్నికల దృష్ట్యా 85 ఏళ్లకు పై బడిన వయో వృద్దులు 40 శాతం కన్నా ఎక్కువ అంగ వైకల్యం కలిగి ఉండి ఇంటి నుండి బయటికి రాలేని వారికి ఇంటి నుండి ఓటుహక్కు వినియోగించు కోవడానికి జిల్లా వ్యాప్తంగా 36 టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు శు క్రవారం నుండి రెండు రోజులపాటు హెూం ఓటింగ్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు



నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కోరుట్ల జగిత్యాల పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలలో 849 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు ఇందులో కోరుట్ల నియోజకవర్గంలో 216 జగిత్యాల నియోజకవర్గంలో 374 ధర్మపురి నియోజకవర్గంలో 259 మంది ఓటర్లు హెూం ఓటింగ్ వినియోగించు కోనున్నారని తెలిపారు శుక్రవారం రోజున జిల్లా వ్యాప్తంగా 320 హెూం ఓటింగ్ లో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నరని రెండవ రోజు శనివారం రోజున నాటికి 810 మంది హెూం ఓటింగ్ లో పాల్గొన్నారని కలెక్టర్ తెలిపారు

# గుండాల మండలంలో ఆగని ఇసుక దందా

**– ప్రభుత్వం హెచ్చరిస్తున్నా పట్టించుకోని అధికారులు**

**– అక్రమ ఇసుక రవాణా బెదిరింపులకు పాల్పడుతున్న ట్రాక్టర్ యాజమానులు**

**– ట్రాక్టర్ యాజమానుల పై ఎలాంటి చర్యలు తీసుకోని అధికారులు – పోలీస్ వ్యవస్థ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పట్టించుకోని అధికారులు**

**– మధ్యాహ్నం, రాత్రి సమయంలో అడ్డు అదుపు లేకుండా దర్జాగా ఇసుక రాయుళ్ల వ్యాపారం**

**– మూడు పూలు ఆరు క?**



యాదాద్రి భువనగిరి / గుండాల మే 04 వుదయం ప్రతినిధి : గుండాల మండల పరిధిలోని మాసాన్పల్లి వస్తాకొండూర్ బండకొత్తపల్లి పెద్దపడిశాల గ్రామాలలోని బిక్కేరు వాగులో సాగుతున్న అక్రమ ఇసుక దోపిడీని మైనింగ్, రెవిన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా ఇసుకను దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు ఈ గ్రామాల నుండి నిత్యం వందలాది ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ అక్రమ ఇసుక వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు బండకొత్తపల్లి వస్తాకొండూర్ గ్రామాలలో ఇసుక ట్రాక్టర్ల యజమానులు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుక అక్రమ రవాణాకు తెరలేపుతున్నారు గ్రామంలోని కాలనీల నుంచి అతివేగంగా ట్రాక్టర్లు వెళ్లడంతో దుమ్ము ధూళి లేచి ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు ఇష్టారాజ్యంగా బిక్కెర వాగులో ఇసుకను తోడడంతో మండుతున్న ఎండలకు తోడుగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ స్థానిక అవసరాలకు ఇసుక లేకుండా చేస్తున్న అక్రమ ఇసుక మాఫియాను స్థానిక జిల్లా అధికారులు మండల రెవెన్యూ పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తుల నుండి ఆరోపణలు ఉన్నాయి. గుండాల మండలం తాసిల్దార్ జల కుమారి రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ ఇటీవల కాలంలో అర్ధరాత్రి వస్తాకొండూర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టు పడిన,ననుబోతు స్వామి అనే ట్రాక్టర్ యజమానిని బైండోవర్ చేయమని స్థానిక గుండాల ఎస్సై యాకన్నాకు తహసిల్దార్ జల కుమారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ ఫోన్ కాల్ చేసి చెప్పిన పట్టించుకోని ఎస్ఐ యాకన్నా వెంటనే అక్రమ ఇసుక రాయుళ్లపై కేసులు నమోదు చేసి అక్రమ ఇసుక దంధాలను నిలిపివేయాలని లేకుంటే భూగర్భ జలాలు అడుగంటిపోయి మండుతున్న ఎండాకాలంలో మూగ జీవరాసులకు సైతం త్రాగునీరు లేక ఇబ్బందుల పాలవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల రైతులు.

# కాంగ్రెస్ పార్టీ తోనే కులవృత్తులు, వీది వ్యాపారులకు న్యాయం జరుగుతుంది - మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ తోనే కులవృత్తులు, వీది వ్యాపారులకు న్యాయం జరుగుతుందని చామల గెలుపు తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. చిరు, విది వ్యాపారులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అన్యాయానికి గురిచేసిందని, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే వారిని కాపాడుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో వారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులంతా కలిసి చిరు, విది వ్యాపారులు పూలు, పండ్లు, చెప్పుల దుకాణ దారులను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన



గ్యారెంటీ కార్డు నింపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పదేళ్లుగా కులవృత్తులకు, వీది వ్యాపారులకు గుర్తింపు లేకుండా పోయిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం సైతం వారికి అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికార వచ్చిన వెంటనే వీది వ్యాపారులకు కుల వృత్తులను ఆదుకునే విధంగా పథకాలు అమలు చేసేందుకు ముందుకు సాగుతుందని వారికి చేయూతగా నిలిచిపోతుందని తెలిపారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు అండగా నిలిచి అభివృద్ధికి బాసటగా నిలిచాలని కోరారు. ఈ కార్యక్రముంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు కాల్య నాగరాజు, సోమ రవీందర్ రెడ్డి, ఎండి జలీల్, ఎండి ఇఫ్తాకర్, ఏశాల , నరాల జంగయ్య, ఎన్ఎస్ యూఐ నాయకులు కాల్య, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం...



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం అధ్యక్షతన నిర్వహించారు

వదిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యం ఇంటింటికి తీసుకువెళ్లి జీవన్ రెడ్డి గెలుపులో కాంగ్రెస్ బూతు లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర వహించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు

జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు బీసీ సెల్ జిల్లా

కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్పల్లి సత్యంరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ రాజేశం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

## ఎన్నికల నిబంధనలు ఉల్లంగించితే చర్యలు తప్పవు

## గూడూరు సీఐ కె. బాబురావు



కొత్తగూడ మే 04(వుదయం ప్రతినిధి ):పార్లమెంట్ ఎన్నికలు సమిపిస్తున్న వేల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తప్పవని గూడూరు సీఐ.కె. బాబురావు అన్నారు.శనివారం రోజున మండల కేంద్రం లో గూడూరు సీఐ కె. బాబురావు, గూడూరు ఎస్సై -2 విశ్వాతేజ, కొత్తగూడ ఎస్సై వి. దిలీప్,పోలీస్ బృందం ఆధ్వర్యంలో మండల పరిధిలో గల గాదె వాగు వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు

తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు.ఈ సందర్భంగా గూడూరు సీఐ కె. బాబురావు మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో వున్నందునా తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచామని ప్రయాణికులు 50 వేల కంటే ఎక్కువ రూపాయలు తీసుకెళ్తే అంతే సంగతులు అని సీజ్ చేస్తామని కావున నిబంధనలు పాటించాలనీ అన్నారు.నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండ వాహనాలు నడిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనాలు తనిఖీ చేస్తుండగా చేస్తుండగా ఎలాంటి ధ్రువపత్రములు లేకుండా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే ఆపి తనిఖీ చేయగా తమ%ఎ%బ్యాగులో ?150,000/- రూపాయలు దొరకడం జరిగిందనీ అట్టి వ్యక్తులను విచారించగా జంగం మహేందర్ రెడ్డి తండ్రి / వెంకట్ రెడ్డి , 45 సంవత్సరములు ,(93000/- రూపాయలు)వృత్తి వ్యాపారం, %=/ శీ% భువనగిరి జిల్లా మరియు మరొక వ్యక్తి అయిన లునావత్ పరమేష్ తండ్రి /తుల్య వయస్సు 38 సంవత్సరాలు,(60,000 రూపాయలు) గ్రామం /దుర్గారాం మం/కొత్తగూడా మహబూబాబాద్ అని చెప్పడం జరిగిందనీ, పట్టుబడ్డ రూపాయలను పంచనామా చేసి ములుగు కలెక్ట్ గ్రీవెన్స్ సెల్ కి పంపించడం జరిగిందనీ తెలిపారు.ఈ తనిఖీల్లో కొత్తగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించాలి.



సత్తుపల్లి మే 04 (వుదయం ప్రతినిధి): రేపు తల్లాడ మండలం, కుర్నవల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరావు ప్రచారంలో గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అని ముద్దునూరు గ్రామంలో సంద్ర వెంకటవీరయ్య నాయకులలో సమావేశం అయినారు. రేపు జరగబోయే టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ రోడ్ షో రూమ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులతోపాటు గ్రామానికి చెందిన అంబేద్కర్, వెనిగండ్ల వెంకటేశ్వర్లు, గుమ్మడి సాంబయ్య, రావూరి హనుమంతురావు, మల్లేశ్వరరావు, చింత భూపతిరావు, రమేష్, నాగా తిరుపతిరావు, బాబు, శివ, చంద్రకాంత్, అంబేద్కర్, నాగేశ్వరావు,యేసు శివ, బాబు, తిరుపతిరావు, కుటుంబరావు, రాఘవలు, రామారావు, నందయ్య, సైదిరెడ్డి, వెంకటేష్ తదితరులున్నారు.

# బుద్ధిస్టు కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

## జిల్లా ఇన్చార్జి మంత్రికి బిఎస్ఐ నాయకుల వినతి



ముధోల్, మే 4 (వుదయం ప్రతినిధి) బుద్ధిష్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం బిఎస్ఐ నాయకులు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ నాయకులు మాట్లాడుతూ భగవాన్ గౌతమ బుద్ధుడు పుట్టిన రోజు బుద్ధ పౌర్ణమి (వైశాఖ పౌర్ణమి) రోజున రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించాలని, ప్రతీ అంసెంబ్లీ నియోజక వర్గంలో క్రిస్టియన్- ముస్లీం మైనార్టీలకు ఇచ్చినట్లుగా బుద్ధ జయంతిని జరుపుట కొరకు రూ2,00,000లు కేటాయించాలి, ప్రతి బుద్దిస్టు మైనార్టీలున్న గ్రామంలో, మండల

కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి బుద్ధ విహార్ కట్టడానికి ఆర్థిక సహాయం అందించాలి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో బుద్దిస్ట్ కల్చరల్ సెంటర్ నిర్మించడానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి రూ.50 కోట్లు ఆర్థిక సహాయం చేయాలి. హైదరాబాద్లో కొత్త సెక్రటరేట్లో బుద్ధ విహార్ కట్టడానికి స్థలాన్ని కేటాయించి బుద్ధ విహార్ కట్టి ఇవ్వాలని కోరారు. డా. బి.ఆర్.అంబేడ్కర్ వ్రాసిన సాహిత్యాన్ని తెలుగులో అనువాదించి తెలుగు అకాడమి ద్వారా 90% సబ్సిడి ద్వారా ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. బుద్దిస్టు తీర్థ యాత్రికులు బౌద్ధ తీర్థక్షేత్రాలు లుంబిని, బుద్ధగయ, సారనాథ్, నలంద ఇతర దేశాలలో ఉన్న తీర్థ క్షేత్రాలను సందర్శించుటకు కొరకు ప్రభుత్వం 90% సబ్సిడితో రవాణా సౌకర్యాలు కల్పించాలి. భగవాన్ గౌతమ బుద్ధుని, డా.బి.ఆర్.అంబేడ్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రలను పాఠ్యంశంలో పెట్టాలి. బుద్దిస్టు మైనార్టీల కోసం మైనార్టీ శాఖలో ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలి. బుద్దిస్ట మైనార్టీలకు ప్రత్యేక రెసిడెన్సీ పాఠశాలలను స్థాపించాలి. రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. బౌద్ధ భిక్షువులు, బౌద్ధాచారులకు నెలకు రూ. 5000లు గౌరవ వేతనం ఇవ్వాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించి డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే, రాష్ట్ర కార్యదర్శి రత్నాజాడే ప్రజ్ఞా కుమార్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాగ్మారే నారాయణ, కోశాధికారి భీమ్రావు వాగ్మారే, రాష్ట్ర కార్యదర్శి మెట్టు గంగాధర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు విట్టల్ భుక్తే, దయానంద్, కాంతారావు వాగ్మారే, భారత్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో సొంత గూటికి వచ్చిన రుద్ర ప్రదీప్



ఖమ్మం మే 04 (వుదయం ప్రతినిధి)::బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో బిజేపి నేత రుద్ర ప్రదీప్ బీఆర్ఎస్ నుంచి సొంత గూటికి తిరిగి బీజేపీలో చేరారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ నుంచి పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు ప్రదీప్ కు పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రదీప్ తో పాటు 24 డివిజన్ కు చెందిన పలువురు కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, డాక్టర్ శీలం పాపారావు, మోతుర్కి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ నేతలు..



కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ యూసఫ్ నగర్ గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్

పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన్పల్లి సత్యం రావు రాజేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ గౌడ్ నగునూరి గంగాధర్ గౌడ్ ఐలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్ యూత్ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ సాయి రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నరావుపెట. మే 4. (వుదయం న్యూస్ ప్రతినిధి )లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కడిదెల పద్మ -కుమారస్వామి దంపతుల కూతురు . వర్షిత నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి తక్కలపెల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య,దండెం రతన్, మండల కాంగ్రెస్ వర్కింగ్



ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,సీనియర్ నాయకులు కామగోని సారంగపాణి, సూరయ్య,తప్పేట స్వామి,గోపతి కుమారస్వామి,తలెబోయిన రాజు,నరిగే శ్రీను,చేలాగోల రాజు,దూడెలు,రెడ్డబోయిన ఐలయ్య,రాజు,మొగిలి, రాజబోయిన కుమారస్వామి, ఐలయ్య,ఒరంగంటి కమలాకర్,మామిండ్ల రాజు, పసునూటి పర్శరాములు, కడిదెల రాజుకుమార్,మచ్చిక సన్నీ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు